# రాయలసీమ జానపద ప్రత్యేక వాద్యం...


# ఉరుములు


జానపద నృత్య చక్రవర్తి,

జానపద కళారత్న ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి


కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల్ని కలిపి రాయలసీమగా పిలుస్తున్నారు. ఒకప్పుడు రేనాటి సీమగా పిలిచేవారు. ఈ సీమలో ఒక్కొక్క జిల్లాలో ప్రత్యేకమైన కళారూపాలున్నాయి. కర్నూలు జిల్లాలో గొరవయ్యలు, చిత్తూరులో వీధి నాటకం, కడపలో చెక్క భజన, అనంతపురంలో ఉరుములు ప్రత్యేకం.

జానపదం అంటే పల్లెటూరు. జన పదాలలో నివసించేవారు జానపదులు. జానపదుల నోళ్లవెంబడే అలవోకగా పాడే పాటలే జానపద గేయాలు. జానపదులే స్వత



హాగా అనేక రకాల వాద్యాలను తయారు చేసుకొని రకరకాల గతుల్లో కొట్టే వాటిని జానపద వాద్యాలుగా ప్రచారంలో ఉన్నాయి. మట్టి వాద్యాలు (కుండ, ఘటం, గుమ్మెట) చర్మవాద్యాలు. డప్పు (తప్పెట), డోలు, ఢమరుకం, డక్కి, మద్దెల, ఉరుము, బుడబుడక, గాలి వాద్యాలు - పిల్లనగ్రోవి, శంఖం, సన్నాయిమేళం, గాలితిత్తి, హార్మోనియం. తీగవాద్యాలు - జౌమిడిక, జవికిని, తంబూర, కిన్నెర మొదలైనవి.

చర్మవాద్యాలలో అనంతపురం జిల్లాలో మాత్రం ప్రచారంలో ఉన్నది 'ఉరుము'. ఉరుమును కొట్టేవారిని 'ఉరుములోల్లు' అంటారు. మాలకులంలో ఒక తెగ నియమనిష్టలతో వాద్యాన్ని ఉపయోగిస్తారు. గ్రామదేవతలైన గంగమ్మ, బొమ్మయ్య, అక్కదేవతలు, వీరనారాయణ స్వామి, పోతలయ్య, గుడుల దగ్గర ప్రతి మంగళవారం, ఆది, సోమవారాల్లో పూజారికి పూనకం తెప్పించడానికి ఉరుమును కొడతారు.

ఆకాశంలో ఉరుము ఉరుముతుంది. (మేఘ గర్జన). ఆ శబ్దానికి అనుగుణంగానే శబ్దం వుంటుంది. ఆకాశంలో మెరుపు వచ్చిన వెంటనే ఉరుము ఉరుముతుంది. ఆ సమయంలో అడవిలో నెమళ్లు నృత్యం చేస్తాయి. ఇది ప్రకృతి సిద్ధం. ఈ సన్నివేశానికనుగుణంగానే ఉరుమును కొడుతుండగా నెమలి ఈకలతో తయారు చేసుకున్న 'కుంచెండ్ల'తో కుంచెలనృత్యం ప్రదర్శిస్తారు. తొలి ఏకాదశి రోజున ధర్మవరం మండలం సుబ్బారావుపేట గ్రామంలో ప్రతి ఏడాదీ ప్రదర్శిస్తున్నారు.

ఉరుముల వారు 1245 సంవత్సరాలకు పూర్వం మొగలాయిల కాలంలో అప్పటి రాజుల పరిపాలనకు పూర్వం శ్రీశ్రీశ్రీ అక్కమ్మగార్లు అనే నాగదేవతలు ఈ నరలోకం వెలుపలికి వచ్చి మానవులకు మహిమల్ని చూపుతూ వారి చేత పూజింపబడుతూ ఈ కలియుగానికి వచ్చి దేవాదుల కొండలో నివసించేవారు. ఈ కొండ అమ్మవారి పేరుతో బాగుందోలేదో తెలుసుకోవడానికి పాలకొండలో ఉండే బ్రహ్మమునితో పంచాగం ద్వారా తెలుసుకుందామని పాలకొండకు పయనమై పోవుచుండగా వీరి రాకను పసిగట్టిన బ్రహ్మముని పాలకొం డలో దాక్కొంటాడు. ఎంత వెతికినా కనిపించలేదు. అక్కదేవత లు ఏకదృష్టితో పారచూశారు. బ్రహ్మముని దాక్కొన్న గుహ దగ్గరకు వెళ్లి పిలిచారు. ఆయన బయటకు రాలేదు. ఆ సమయంలో అక్కమ్మగార్లు మాట్లాడుకొని మేలుకొని సాధ్యములా వర్షాలతో పైన ఉరిమే ఉరుములు కింద వురికేలా కొండ అంతా ప్రతిధ్వనించేలా ఒక ఓంకారనాథ శబ్దాన్ని సృష్టించాలని నిర్ణయించుకుని రెండు మట్టి బొమ్మల్ని చేసి వాటిని జీవకళనిచ్చి సినన్న సింగరయ్య, కాలి రేవుసాయన్న అని పేర్లు పెట్టారు. వారికి పల్ల యేగుమాను తొలిచి కంచుతో కప్పి మేకల చర్మాన్ని